'అమ్మ' పిల్లల అభివృద్ధికి తోడ్పడాలి

కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 12: జిల్లాలోని అన్ని అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధికి, తద్వారా అక్కడి పిల్లల ఉజ్వల భవితకు సంబంధిత కమిటీలు తోడ్పడాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం వీవోలు, ఏఏపీసీ సభ్యులకు లేఖలు పంపారు. అందులో ఇలా ఉంది– 'అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల విద్యార్థులందరి వివరాలు దోష రహితంగా యూడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదై ఉండాలి. ప్రతి విద్యార్థికి ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్) ఐడీ జనరేట్ చేయాలి. దీని ద్వారా విద్యార్థికి సంబంధించిన సమస్త సమాచారం డిజిటల్ లాకర్‌లో భద్రంగా ఉంటుంది. భవిష్యత్తులో ఎప్పుడైనా ఆ విద్యార్థి అపార్ ఐడీ ఎంటర్ చేయగానే.. సమస్త సమాచారం మొత్తం తెలుస్తుంది. నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ–2020 ప్రకారం విద్యార్థులందరికీ అపార్ ఐడీ తప్పనిసరి.జిల్లాలోని అన్ని పాఠశాలలు విద్యాంజలి 2.0లో రిజిస్టర్ అయ్యేలా చూడాలి'.

విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి: కలెక్టర్

విద్యార్థులు సేకరించిన మట్టి నమూనాను పరిశీలిస్తున్న కలెక్టర్

టేకులపల్లి, డిసెంబర్ 12: ప్రస్తుత ప్రపంచంలో వ్యవసాయం భూసారాలపై ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. గురువారం మండలంలోని బద్దుతండాలోగల ఏకలవ్య గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల విద్యార్థులే స్వయంగా గ్రామంలో ఉన్న 50మంది రైతుల వ్యవసాయ క్షేత్రంలో 50 మట్టి నమూనాలు సేకరించి పాఠశాల ల్యాబ్‌లో స్వయంగా పరీక్ష చేసి ఫలితాలను రైతులకు వివరించాలన్నారు. అన్నీ ఆశ్రమ పాఠశాలల్లో మట్టి నమూన పరీక్షలు నిర్వహించాలని డీఏవోకు సూచించారు. భవిష్యత్ తరాలకు మంచి భూమి ఇచ్చేందుకు ఇప్పటి నుంచే వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఏవో బాబురావు, ఇల్లెందు ఏడీఏ లాల్‌చంద్, ఏవోలు సాయినారాయణ, అన్నపూర్ణ, ఎంపీడీవో రవీందర్‌రావు, నాగభవాని, ఎంపీవో గణేశ్ గాంధీ, ఏఈవోలు శ్రావణి, రమేశ్, పాఠశాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన ఆర్జేడీ

దమ్మపేట రూరల్, డిసెంబర్ 12: మండలంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి గురువారం సందర్శించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు భోదనలో అనసరించాల్సిన పద్ధతులపై సూచనలు చేసారు. తొలుత విద్యా వనరుల కేంద్రంలో గతంలో ఎంఈవోగా విధులు నిర్వహించిన వనమా వెంకటేశ్వరరావుపై ఫిర్యాదులు చేసిన ఉపాధ్యాయులను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆర్జేడీ వెంట ఎంఈవో లక్ష్మి వున్నారు.

రండి.. వినండి.. చదవండి.. ఎదగండి..!

పాల్వంచ రూరల్, డిసెంబర్ 12: ''విద్యార్థులారా.. రోజూ కాలేజీకి రండి, పాఠాలు శ్రద్ధగా వినండి. ఏకాగ్రతతో చదవండి. భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగండి'' అని, మండలంలోని లక్ష్మీదేవిపల్లి (ఎస్) ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శంకర్ కోరారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులతో కళాశాలలో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా తొంభై రోజుల స్టడీ ప్లాన్ సిద్ధం చేసినట్లు చెప్పారు. విద్యార్థుల మానసిక వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను గమనిస్తుండాలని, చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాలని కోరారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. కళాశాలలోని సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ అపార్ కార్డులు: డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 12: ఈ నెల చివరి వారంలోగా యూ డైస్ ప్లస్‌లో ఉన్న విద్యార్థులందరికీ అపార్ కార్డులు సిద్ధం చేయాలని డీఈవో వెంకటేశ్వరాచారి చెప్పారు. యూ డైస్ ప్లస్ అప్‌డేటేషన్, విద్యార్థులకు అపార్ కార్డ్ జనరేషన్‌లో సందేహాల నివృత్తిపై అన్ని మండలాల్లోని స్ట్రాంగ్ టీచర్లకు జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సతీష్‌కుమార్ గురువారం శిక్షణ ఇచ్చారు. పాత కొత్తగూడెంలోని ఆనందఖని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కూడా విధిగా యూ డైస్ ప్లస్ డేటాను అప్‌డేట్ చేసి పాస్‌వర్డ్, ఐడీ జనరేట్ చేయాలని అన్నారు. విద్యాశాఖ సీఎంవో సైదులు, ఎఫ్ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 12: త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేలా రాజకీయ నాయకులు సహకరించాలని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుడారు. మండలంలో 16, 837 ఓటర్లకు గాను 98 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెటపాలన్నారు. ఎంపీవో షబ్నా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్..

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 12: వివిధ పార్టీలకు చెందిన నాయకులతో ఎంపీడీవో ధన్‌సింగ్ గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో రానున్న పంచాయతీల ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లపై అనుకూల స్థితిగతులపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీవో చిరంజీవి, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం, డిసెంబర్ 12: త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో ఈదయ్య గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

దుమ్ముగూడెం, డిసెంబర్ 12: ప్రతి విద్యార్థి ధ్యానం చేస్తే మానసిక ప్రశాంతత కలుగుతుందని భద్రాచలం హెల్ప్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు బుజ్జి కృష్ణంరాజు, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ సీతామహాలక్ష్మి అన్నారు. గురువారం విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. విద్యార్థులకు మానసిక ధైర్యం, మెడిటేషన్, టైం మేనేజ్‌మెంట్, రిజోనేషన్, డెసిషన్ మేకింగ్ స్కిల్స్, హౌ టు బిల్డ్ కరేజ్ అండ్ కాన్ఫిడెన్స్ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ వేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వే పూర్తి వివరాలు యాప్‌లో పొందుపర్చాలి

అశ్వాపురం: ఇళ్ల సర్వే చేస్తున్న అధికారులు, అశ్వారావుపేట టౌన్: వివరాలు సేకరిస్తున్న అధికారులు, టేకులపల్లి: సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

అశ్వాపురం, డిసెంబర్ 12: మండలంలోని చిన్నతాండాలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వేను ఎంపీడీవో గంటా వరప్రసాద్, అశ్వాపురం పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు పూర్తి ఆధారాలు సేకరించి యాప్‌లో పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొల్లపల్లి నరేశ్‌కుమార్, కోలా శశికాంత్, ఫీల్డ్ అస్టింట్ జర్పుల లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది గద్దల శివకృష్ణ, నల్లగట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్..

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 1: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం అధికారులు సర్వే నిర్వహించారు. ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించగా ఆ యాప్ ద్వారా నేరుగా దరఖాస్తుదారుని ఇంటికెళ్లి వారి స్థితి గతుల వివరాలను యాప్‌లో పొందు పరుస్తున్నారు. సర్వే ద్వారా అర్హులను ప్రభుత్వం గుర్తిస్తుం

ఇల్లెందు: సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ చర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ శ్రీకాంత్

దని ఈవో కే శ్రీరామ్మూర్తి తెలిపారు. ఈ సర్వేలో పంచాయతీ సిబ్బంది, నాయకులు జూపల్లి ప్రమోద్, తుమ్మా రాంబాబు, నంద్రు రమేశ్ తదితరులు ఉన్నారు.

టేకులపల్లి మండలంలో..

టేకులపల్లి,డిసెంబర్12: మండలంలో గోలియాతండా, మూడ్‌తండా గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లు యాప్ ద్వారా సర్వేను ఎంపీడీవో రవీంద్రరావు, తహసీల్దార్ నాగభవాని పరిశీలించారు. వారు మాట్లాడుతూ వివరాలు సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దీప్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందులో..

ఇల్లెందు,డిసెంబర్12: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం ఇల్లెందులో జరుగుతున్న సర్వేను ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇళ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, కౌన్సిలర్లు నాగలక్ష్మి, కమిటీ సభ్యులు ఇమామ్‌బాయ్, నెల్లూరు సైదులు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు అడిగితే చంపుతామంటున్నారు

టేకులపల్లి, డిసెంబర్ 12: నాయనమ్మను వృద్ధాప్యంలో చేసుకుని చనిపోయక కర్మకాండలు చేసిన మనవడు కుటుంబ సభ్యులను డబ్బులు అడిగితే ప్రాణాలు తీస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. టేకులపల్లి బోడబజారుకు బోడ సూర్య, షాలిని దంపతులు గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం నాయనమ్మ బోడ మారోణి మృతి చెందిన సమయంలో ఆమె నలుగురు కుమారులు వచ్చి నాయనమ్మ కర్మలకు ఖర్చు పెట్టుకో అని ఉమ్మడిగా ఉన్న ఆస్తిలో ఆ డబ్బులు ఇస్తామని చెప్పారని అన్నారు. కర్మకాండలకు ఇతర ఖర్చులు రూ.ఆరు లక్షలు అయ్యాయన్నారు. రెండు సంవత్సరాల నుంచి డబ్బులు అడిగితే ఇస్తామని దాటవేసారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయనమ్మకు పెట్టిన డబ్బుల విషయంలో అప్పుల పాలు అయ్యాయని, ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

యూఆర్ఎస్ సందర్శన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 12: కొత్తగూడెంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యూఆర్ఎస్)ను గురువారం ఎంఈవో ప్రభుదయాళ్ సందర్శించారు. అక్కడి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ఉద్దేశించిన ఈ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కేళ్లు అందించారు.

ఎస్సీ వర్గీకరణ ఏక కమిటీ చైర్మన్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్

ఇల్లెందు, డిసెంబర్ 12: ఖమ్మం పర్యటనకలు వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏక కమిటీ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్‌లను ఎమ్మార్పీస్ కాష్ట కార్యదర్శి మేకల శ్యాం మాదిగ ఆధ్వర్యంలో నాయకులు ఖమ్మం కలెక్టరేట్‌లో కలిశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయనను కలిసిన వారిలో బోశాల దుర్గారావు, మెంతన ప్రకాశ్ పాల్గొన్నారు.

మాదొక్కటే జేఏసీ.. మరొకటి ఒప్పుకోం

'రెవెన్యూ' జేఏసీ చైర్మన్ అమర్నేని

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ): ''మాది ఒక్కటే జేఏసీ. ఎవరో ఓ వ్యక్తి వచ్చి, తప్పుడు సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేస్తే ఒప్పుకోం. ఉద్యోగులను బెదిరిస్తే ఊరుకోం'' అని, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా) చైర్మన్ అమర్నేని రామారావు అన్నారు. జిల్లాలోనైనా, రాష్ట్రంలోనైనా తమదొక్కటే జేఏసీ ఉందని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం మాత్రం తమ జేఏసీకే సాధ్యమవుతుందని చెప్పారు. ఆయన గురువారం కొత్తగూడెంలోని సూర్యా ప్యాలెస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల్లో ఇప్పటికే కొన్ని పరిష్కారమైనట్లు చెప్పారు. ఉద్యోగ సంఘాలన్నీ జేఏసీగా ఒకే తాటిపై ఉన్నాయన్నారు. పాత

మాట్లాడుతున్న అమర్నేని రామారావు, వెంకటపుల్లయ్య

పెన్షన్ విధానం అమలు డిమాండుకు జేఏసీ కట్టుబడి ఉందన్నారు. పెండింగ్ బిల్లులను త్వరలో సాధించుకుంటామన్నారు. కొత్త పీఆర్‌సీ కూడా రాబోతుందని చెప్పారు. జేఏసీ కన్వీనర్ సంగం వెంకటపుల్లయ్య, బాధ్యులు దొడ్డా పుల్లయ్య, కంచర్ల సాయిభార్గవ, మహేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, షరీఫ్, మంగీలాల్, చౌహాన్, బండి వెంకటేశ్వర్లు, వనమా శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడదాం

మణుగూరు టౌన్, డిసెంబర్ 12: సమిష్టి కృషితో నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడదామని మణుగూరు ఇన్‌చార్జి జీఎం, మల్టీ డిపార్ట్‌మెంట్ టీం కన్వీనర్ టీ లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఈ నెల 12నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం మల్టీ డిపార్ట్‌మెంట్ తనిఖీ బృందం మణుగూరు ఓసీని సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, అధికారులకు 'మన సంస్థ, మన గని, మన బాధ్యత' అనే అంశాలపై అవగాహన కల్పించారు. సీఎండీ బలరాం ఆదేశాల మేరకు 11 ఏరియాల్లో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా మణుగూరు ఏరియాలోని ఉపరితల గనుల్లో సమావేశాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం ఐఈడీ వెంకట్రావ్, డీజీఎం రమేశ్, అనురాధ, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఎస్‌వోటు జీఎం శ్యాంసుందర్, వై.రాంగోపాల్, గట్టయ్య, రాజేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్‌రావు, శ్రీనివాస్, అవినాష్, నవీన్ పాల్గొన్నారు.

గోదావరిపై తెప్పోత్సవం ఘనంగా నిర్వహించాలి

పర్ణశాల, డిసెంబర్ 12: పర్ణశాల పుణ్యక్షేత్రంలో జరిగే ముక్కోటి ఏర్పాట్లలో భాగంగా జనవరి 9న జరిగే తెప్పోత్సవం గోదావరి నదిపై ఘనంగా నిర్వహించాలని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ రాంప్రసాద్, నీటిపారుదల అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు పర్ణవాల ప్రధాన రహదారిపై చెరువు నీరు ప్రవహించి రోడ్డు దెబ్బతినడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వెంటనే స్పందించి మరమ్మతుల కోసం నీటిపారుదల శాఖకు మూడు లక్షలు నిధులు మంజూరు చేశారు. ప్రధాన రహదారిపై చెరువు నీరు రాకుండా రోడ్డు కింది భాగం నుంచి పైపు కల్వర్టు పనులను చేపట్టామన్నారు. గురువారం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఈ మధుసూధన్‌రావు, ఏఈఈ రాజ్‌సుహాస్, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

బూర్గంపహాడ్, డిసెంబర్ 12: మండలంలోని సోంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం నూతన భవనం నిర్మాణానికి తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ.20లక్షల నిధులు మంజూరయ్యాయని, గ్రామంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో భవన నిర్మాణం నిలిచిపోయిందని తెలిపారు. 2018లో సోంపల్లి పాఠశాల దగ్గరలో ఉన్న స్థలాన్ని గ్రామస్తులు, ఉపాధ్యాయులు విరాళాల ద్వారా సేకరించిన నగదుతో 23 కుంటల భూమిని కొనుగోలు చేశారన్నారు. ఈ భూమిలో కొంత స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి ఇవ్వడానికి గ్రామస్తులు ముందుకొచ్చారని పేర్కొన్నారు. ఈ స్థలానికి రోడ్డు మార్గం లేకపోవడంతో నడిపింటి వెంకటేశ్వర్లు, గోనె జయమ్మను సంప్రదించి వారి సొంత స్థలాల నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడంతో వారిని అభినందించారు. అనంతరం సోంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను, ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, బోరెం సంపత్‌కుమార్, పండగ రాములు, ధనుగూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

ములకలపల్లి, డిసెంబర్ 12: మల్టీపర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం ములకలపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో మాట్లాడారు. పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, జీవో నెంబర్ 51ని రద్దు చేయాలన్నారు. ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దొడ్డ రవి, నిమ్మల మధు, గంగా శ్రీనివాసరావు, చిక్కుల శ్రీను, కారుమంచి సాయి, రక్కాధరరావు, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్లు పెంచాలి

చంద్రుగొండ, డిసెంబర్ 12: పెరిగిన జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్లు పెంచాలని నియోజకవర్గ మాలమహానాడు ఉపాధ్యక్షుడు దాసరి రామారావు డిమాండ్ చేశాడు. గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టీస్ షమీమ్ అక్బర్‌ను చంద్రుగొండ మండల మాలమహానాడు నాయకులు సమస్యను వివరించారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు తలారి నాగరాజు, అంబేద్కర్‌యూత్ నాయకులు ఇల్లంగి బాలకృష్ణ, బేతి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలుంటే తెలపాలి

చంద్రుగొండ, డిసెంబర్ 12: మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో 134 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిని పంచాయతీ కార్యాలయాల్లో డ్రాప్టింగ్ పబ్లిషింగ్ చేశామని ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా రాజకీయ పార్టీలు తెలపాలని ఎంపీడీవో అశోక్ సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై మతకు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలన్నారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట్రావు

చర్ల, డిసెంబర్ 12: మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా మంజూరైన అంబులెన్స్‌ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆరోగ్య రక్షణలో భాగంగా మంజూరైన అంబులెన్సు సేవలు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణపురం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ దివ్యనయన, డాక్టర్ నగేష్, ఎంపీడీవో ఈదయ్య, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, డిసెంబర్ 12: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

మండలానికి ఇద్దరు ప్రభుత్వ వైద్యులు

డాక్టర్ హారిక

డాక్టర్ నగేశ్

చర్ల, డిసెంబర్12: మండలానికి మరో ఇద్దరు ప్రభుత్వ వైద్యులు నియామకమయ్యారు. మండలంలోని సత్యనారాయణపురం పీహెచ్‌సీకి డాక్టర్ నగేశ్, కొయ్యూరు పీహెచ్‌సీలో డాక్టర్ హారిక గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సత్యనారాయణపురం పీహెచ్‌సీలో డాక్టర్ దివ్యనయన, కొయ్యూరు (చర్ల) పీహెచ్‌సీలో డాక్టర్ శ్రీధర్ వైద్యసేవలు అందిస్తున్నారు. చర్లలోని సీహెచ్‌సీలో ఇప్పటికే ముగ్గురు వైద్యులు డాక్టర్ బూరుగడ్డ సాయివర్ధన్, డాక్టర్ కాంత్, డాక్టర్ జగన్ ఉన్నారు.

తాటినాగులగుంపులో సెమి క్రిస్మస్

కేక్ కట్ చేస్తున్న సీయోన్ కుమార్

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12: మండలంలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ తాటినాగులగుంపులోని సీయోన్ చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకలను గురువారం నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చిని రంగులు, విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం క్రీస్తు గీతాలను ఆలపించగా చిన్నారులు చేశారు. తొలుత క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో పాస్టర్లు, పండువారిగూడెం, అల్లిగూడెం గ్రామల సంఘస్తులు పాల్గొన్నారు.

'వైద్య దేవుళ్ల'కు సన్మానం

పాల్వంచ రూరల్, డిసెంబర్ 12: ''వైద్యం చేసి, ప్రాణాలు నిలుపుతున్న వైద్యులు.. దేవుళ్లతో సమానం. అత్యుత్తమ సేవలందిస్తున్న మీరంతా వైద్య దేవుళ్లే'' అని, మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉత్తమ వైద్యశాలగా పాల్వంచ ఆస్పత్రికి ఇటీవల జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా అక్కడి వైద్యులను ఆయన గురువారం సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. వారిని సన్మానించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, ఇతర ప్రముఖులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, వై.వెంకటేశ్వర్లు, వెంకటాచారి, గంధం నర్సింహారావు పాల్గొన్నారు.

కేటీపీఎస్ సీఈకి సన్మానం

పాల్వంచ రూరల్, డిసెంబర్ 12: కేటీపీఎస్ ఆరోదశలోని 500 మెగావాట్ల 11వ యూనిట్ గత వంద రోజులుగా నిర్విరామంగా పని చేస్తున్నది. ఈ సందర్భంగా, కేటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర్‌రావును తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్య